విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

రూ.1.80 లక్షలతో జగనన్న ఇళ్లు
ఎలా పూర్తి చేస్తారో చెప్పాలి: సీపీఐ

విశాలాంధ్ర,వినుకొండ: రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న కాలనీ గృహాలు మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా పునాదులకే పరిమితం చేయడం నిరుపేదలను నిలువునా మోసం చేయడమేనని సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గురువారం వినుకొండ ఏరియా సమితి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని చెక్క వాగు జగనన్న కాలని వాసుల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారికి వాల్‌పోస్టర్లు పంపిణీ చేశారు.

అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ, ఇల్లు కట్టాలంటే కనీసం రూ.5 లక్షలు కావాలని, ఇసుము, ఇసుక, ఇటుక, సిమెంటు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షలతో లబ్ధిదారులు ఏవిధంగా ఇల్లు పూర్తి చేస్తారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. సీపీఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇప్పటికే చాలా వరకు జగనన్న గృహాలు పూర్తి చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ, ప్రత్యక్ష పరిస్థితులు అలా లేవని,అన్ని ప్రాంతాల్లో పునాదులకే పరిమితం అయ్యాయని పేర్కొన్నారు. అధికారుల బెదిరింపులకు పేద ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని ఆయన అన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు పునాదులు వేసి బిల్లులు చేసుకొని వెళ్లిపోవడం జరిగిందని అన్నారు.

టిడ్కో గృహాలు కూడా మౌలిక సదుపాయాలు కల్పించి ు వెంటనే లబ్ధిదారులకు సొంతం చేయాలని డిమాండ్ చేశారు. రూ.5 లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా లేకపోతే ఫిబ్రవరి 6న లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా చేపడతామని, అప్పటికి స్పందించకుంటే 22న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. సీపీఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నెబొయిన వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు ఆర్.వందనం, సాంబయ్య, మల్లికార్జునరావు, శ్యాంసన్, అబ్రహం, రామలింగయ్య, కోటేశ్వరరావు, మార్తమ్మ, సుబ్బాయమ్మ, రామలక్ష్మమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

కవి సార్వభౌముడు వేమన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రపంచ వ్యాప్తంగా సమసమాజ స్థాపనకు ఎనలేని కృషి చేసిన కవి సార్వభౌముడు,సాత్వికుడు వేమన అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు అన్నారు. హౌస్‌గణేష్ గ్రామ సమీపంలో ఘాట్ రోడ్ రెడ్డి రాజుల వారసత్వ ప్రదర్శన శాల(మ్యూజియం) ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజా కవి యోగి వేమన జయంతోత్సవాల్లో డొక్కా వేమన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అఖిల భారత రెడ్ల సంక్షేమ సమాఖ్య శ్రీశైలం సంధ్యాల జిల్లా సహకారంతో సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు దొంతిరెడ్డి శంకర్‌రెడ్డి(వేమారెడ్డి) అధ్యక్షతనలో మ్యూజియం కన్వీనర్ బొడపాటి అంజిరెడ్డి సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ , తిక్కన, వేమన, గురజాడ గొప్ప త్రిమూర్తులని, వేమన వారసుడు గుర్రం జాషువా అని వీరందరికి సమాజ నిర్మాణానికి గొప్ప సాహిత్యాన్ని కల్పించిన ప్రపంచ స్థాయిలో పేరొందిన గొప్ప సామాజిక సిద్ధాంతాన్ని కోరిన మహాపురుషుడు మహా కవి వేమన అని కొనియాడారు. షేక్ షహెలా నర్గీస్, దాసరి కత్రేణమ్మ, కాకుమాను సదాశివారెడ్డి, బైరెడ్డి అంజిరెడ్డి, చల్లా అంజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా యోగి వేమన జయంతి

విశాలాంధ్ర , వినుకొండ: పట్టణంలోని యోగి వేమారెడ్డి సేవా సమితి కార్యాలయంలో గురువారం యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. వేమన చిత్రపటానికి పులమాలలతో నివాళు లర్పించారు. సేవా సమితి కార్యదర్శి పి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాకు యోగి వేమన పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చల్లా రవీంద్రనాథ్ రెడ్డి, యారం రామిరెడ్డి,కర్నాటి చెన్నకేశవ రెడ్డి, మూలే వెంకటేశ్వర రెడ్డి, కేసరి ప్రకాష్ రెడ్డి,మూలే బాల చెన్నారెడ్డి, మాలపాటి కోటిరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, పి.వి,రమణారెడ్డి, సుబ్బారెడ్డి, తుమ్మా రామకృష్ణారెడ్డి, కొండా అయ్యపరెడ్డి, రాధాకృష్ణ రెడ్డి,భవనం సంజీవరెడ్డి,లేళ్ల అంజిరెడ్డి,అనిల్ రెడ్డి,మేకపోతుల దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

676 మంది రక్తదానం

విశాలాంధ్ర , వినుకొండ: ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం టిడిపి ఆధ్వర్యంలో గంగినేని కళ్యాణ మండపంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. బ్లడ్ డొనేషన్ క్యాంపును మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ప్రారంభించారు. 676 మంది రక్తదానం చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తిరుపతి బ్రాంచ్ ఇంచార్జ్ చెన్నుపాటి రవికుమార్, పర్యవేక్షణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

భ్రష్టు రాజకీయాలే జాతి భవిష్యత్‌కు శాపాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రధాన పార్టీల భ్రష్టు రాజకీయాలే జాతి భవిష్యత్‌కు తీరని శాపాలుగా మిగిలాయని ప్రముఖ విశ్లేషకులు ఆర్‌వీ సింగరయ్య ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'నేరగ్రస్త రాజకీయాలు-పార్టీలు' అనే అంశంపై గురువారం చర్చ జరిగింది. ఆయన మాట్లాడుతూ, నేరచరితుల్ని నేతలుగా తీర్చిదిద్దడంలో అన్ని ప్రధాన పార్టీలు ఒకేవిధంగా వ్యవహరించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. విశ్రాంత హెచ్‌ఎం సీహెచ్ అనంతరామయ్య, సీనియర్ ఇంజనీర్ ఎస్. సదాశివం, వాణిజ్యవేత్త బసవ గుప్తా, మురళీకృష్ణ మాట్లాడారు. కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఆలా

విశాలాంధ్ర-పెదకూరపాడు : విజయవాడలోని బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి, పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబు రావు, జిల్లా ఇన్‌చార్జ్ గుండాల సైదులు సమక్షంలో గురువారం తన అనుచరులతో ఆలా రామక్రిష్ణ రావు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ, ఆర్కేని జిల్లా ప్రధాన కార్యదర్శితో పాటు పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. తిరుపతిరావు, దుగ్గి శ్రీనివాసరావు, చింతపల్లి శ్రీధర్, సంగీతరావు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, రాజు, మణికంత పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-రేపల్లె : పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రేపల్లె ఏరియా కార్యదర్శి పి.నాగాంజనేయులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్టు, పర్మినెంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సీపీఐ ఆధ్వర్యంలో గురువారం కమిషనర్ విజయ సారధికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ, హెల్త్ కార్డులను మంజూరుతో పాటు పీఎఫ్ ఖాతాలను సవరించి రుణాలను మంజూరు చేయాలని ఆయన కోరారు. కార్మికులకు సెలవు ఇవ్వాలని కోరారు. స్పందించిన కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారని నాగాంజనేయులు చెప్పారు. సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.శ్రీనివాసరావు, ఎం.దుర్గారావు, సత్యవతి, వై.భానుమూర్తి, పి.శివయ్య, చిరంజీవి, వై.దుర్గమ్మ, తుపాకుల కుమారి, ఎం.లక్ష్మి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : ఇంటి పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని డీఎల్పీఓ జయకృష్ణ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో పన్ను వసూళ్లపై ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోనే పన్ను వసూళ్లలో శావల్యాపురం మండలం వెనుకంజలో ఉన్నదని, మార్చి 31 లోపు 100 శాతం పన్నుల వసూళ్లు పూర్తిచేయాలని ఆదేశించారు.

వసూళ్ల డిమాండ్ రూ.43 లక్షలు ఉండగా ఇప్పటి వరకు రూ.4 లక్షలు మాత్రమే వసూలు చేశారని, మిగిలిన రూ.39 లక్షలను ఫిబ్రవరి ఆఖరు లోపు వసూలు చేయాలని కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు.

పన్ను వసూళ్ళలో సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ సభ్యులందరూ సహకరించి 100 శాతం వసూళ్ళు అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య, ఈఓపీఆర్‌డీ పొట్టేపాలెం సుగుణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతం గా కొనసాగించాలని కోరుతూ గురువారం స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డిని తన కార్యాలయంలో కేవీపీఎస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ నల్లపు కిషోర్ బాబు, సభ్యులు బి.స్వామినాథన్, ఏనుగుల కమలాకర్, కె.జోసెఫ్, సీహెచ్ కోటేశ్వరరావు, కారుమంచి రాజారావు ఉన్నారు.

అధికారమే ధ్యేయంగా పనిచేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నిరుద్యోగుల పక్షాన యువత విద్యార్థుల సమస్యలతో పాటు తెలుగుదేశం పార్టీ అధికారమే ధ్యేయంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగుయువత నేతలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సూచించారు. ఉండవల్లి లోని తమ నివాసంలో జిల్లా తెలుగుయువత నాయకులు సాయికృష్ణ, ఫిరోజ్, చెరుకుపల్లి నాగరాజు, ఎస్ డి జిలాని, శివకుమార్, గుంటి సతీష్‌లు లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. లోకేశ్ చేపట్టబోయే 'యువగళం' పాదయాత్రకు పూర్తి సంఘీభావం తెలియజేసారు.

రోడ్డు ప్రమాదాలకు నిర్లక్ష్యమే కారణం

విశాలాంధ్ర-నరసరావుపేట : రోడ్డు ప్రమాదాలు జరగటానికి డ్రైవర్ల నిర్లక్ష్యమే కారణమని, వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా డీటీఓ కె.పరంధామ రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని ఎన్ఈసీ ఇంజనీరింగ్ కాలేజీలో ఐక్యూ ఏసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో పరంధామ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై సూచనలు చేసి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది 1.50 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, నాలుగు లక్షల మంది క్షతగాత్రులు అవుతున్నారని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలని సూచించారు. కాలేజీ చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ చక్రి, సెక్రటరీ రమేష్, ప్రిన్సిపాల్‌లు డాక్టర్ సునీల్, డాక్టర్ శ్రీనివాస్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీధర్లు, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ ప్రసాద్, శ్రావ్య పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయిలో పోటీపడాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పోటీపడాలని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపాలని తెలిపారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య, ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పీఎంజేఏవై సర్వే వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి-1, 2 సచివాలయంలో పీఎంజేఏవై సర్వే తక్కువగా ఉందని, వేగవంతం చేయాలని ఎంపీడీఓ జీఎల్ఎన్ గుప్తా పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, సచివాలయ సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన దుర్గి-1, 2 సచివాలయాలను తనిఖీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా సర్టిఫికెట్ అందజేయాలని డిజిటల్ అసిస్టెంట్లను ఆయన ఆదేశించారు. అనంతరం కోలగుట్ల సచివాలయానికి వెళ్లి ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రజా కవి వేమన జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మహాత్మా జ్యోతిరావు పూలే సేవ సంఘం అధ్యక్షులు ఉప్పాల భాస్కరావు పాల్గొని మాట్లాడారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వేమన పద్యాల పోటీ నిర్వహిం చి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సహక బహుమతి అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, కాస్తూరి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ ఇంచార్జీ అధికారి డి.వీర్రాజు, గోవిందు సరోజిని, సాంబిరెడ్డి తదితరులున్నారు.

సామాజిక విప్లవకారుడు వేమన

విశాలాంధ్ర-పెదనందిపాడు : ఆనాటి సమాజంలోని అపవాదములను, మూఢనమ్మకాలను ఎత్తిచూపి నిజాన్ని మన ముందు ప్రతిబింబించిన హేతువాది, సామాజిక విప్లవకారుడు యోగివేమన అని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు. గ్రంథాలయంలో గురువారం వేమన జయంతిని గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మోహనరావు మాట్లాడుతూ పండిత లోకానికి పరిమితమైన వేదాంతాన్ని పామరులకు కూడా అర్థమయ్యే రీతిలో సరళమైన పదాలతో, స్వచ్ఛమైన, అచ్చమైన తేనె లాంటి తేట తెలుగు పద్యాలతో వివరించిన మహానుభావుడు వేమన అని కొనియాడారు. గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు, జి.సాయిబాబు, కొలగాని మంజుల, గేరా రామస్వామి, మాబు సుభాని, ఆనందరావు పాల్గొన్నారు.

అభ్యుదయ కవి...

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రపంచ సాహిత్యంలో మొట్టమొదటి అభ్యుదయ కవి యోగి వేమన అని ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద రావు అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం యోగి వేమన చిత్రపటానికి ఎమ్మెల్సీ, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, మహాకవి శ్రీశ్రీ తెలుగు కవిత్వంలో తిక్కన, వేమన, గురజాడ మూల పురుషులు అన్నారు. వీరే గాక గుర్రం జాషువా పద్య కవిత్వం రాయడానికి ప్రేరణ వేమన అన్నారు. రాజ కుమారి మాట్లాడుతూ వేమన శతకాలు మనకు దగ్గరగా, మనల్ని మనం ప్రశ్నించుకునే విధంగా ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చంద్ర శేఖర రావు, స్టేఫ్ సిఈఓ పి. వెంకటనారాయణ, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధు సుధాన రావు, డిఎస్ఓ పద్మశ్రీ, స్టేఫ్ మేనేజర్ రాధికా, కలక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వేమన కవిత్వం అద్భుతం

విశాలాంధ్ర-ఈపూరు : వేమన ఆటవెలది పద్యాల రూపంలో సామాన్యులకు అర్థమయ్యే భాషలో అద్భుత కవిత్వం అందించారని ముప్పాళ్ల గ్రంథాలయాధికారిణి ఎస్.నాగలక్ష్మి అన్నారు. గంథాలయంలో ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నాగలక్ష్మి మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి వేమన పద్యాలు గొప్ప సంపద అని పద్యాల ద్వారా సామాజిక రుగ్మతలపై అక్షర బాణాలను సంధించారన్నారు. వేమనపై ఎంతోమంది పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురించారని వేమన పద్యాలను ప్రతి ఇంటికి చేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు సూరే అప్పారావు, రామారావు, హరిబాబు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

వేమన సాహిత్యం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : సమాజానికి సరళమైన రీతిలో పద్యాల ద్వారా జీవన సారాన్ని వివరిస్తూ మార్గనిర్దేశికత్వాన్ని అందించి శాశ్వత కీర్తించిన యోగివేమన సాహిత్యం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమని ధృతి అధ్యక్షులు కళ్ళం హరినాధ రెడ్డి అన్నారు. ధృతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల వివేకానంద కాలనీలో యోగివేమన జయంతి సభను ఘనంగా నిర్వహించారు. విశిష్ట అతిథులుగా వివేకసారి సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి తదితరులు హాజరై ధృతి అధ్యక్ష, కార్యదర్శులు కళ్ళం హరినాధ రెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం, కన్వీనర్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణలతో కలిసి యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వేమన సాహిత్యాన్ని భావితరాలకు అందించే కృత నిశ్చయంతో ధృతి సంస్థ ఎన్నో ఏళ్లుగా వేమన జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కూడా యోగి వేమన జయంతిని జనవరి 19న ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించడం శుభపరిణామం అన్నారు.

రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-యడ్లపాడు : గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టీనా యడ్లపాడు మండల పరిషత్ కార్యాలయంను గురువారం సందర్శించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పి.ఝాన్సీసాగర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.హనుమా రెడ్డి, మండల పరిషత్ విస్తరణాధికారి బి.వరూధిని, సిబ్బందితో సమీక్షించారు. చైర్‌పర్సన్ రికార్డులను పరిశీలించారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సేవా దృక్పథం ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: వైద్యాన్ని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో చేయాలని శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి సూచించారు. స్థానిక బ్రాడీపేట 2వ లైను 13వ అడ్డరోడ్డులో ప్రముఖ డెంటిస్ట్, అండ్ కాస్మటాలజిస్ట్ డాక్టర్ అనూష బేగం అందుబాటులోకి తెచ్చిన 'ఎబిస్ (డెంటల్ అండ్ ఈస్తెటిక్స్)సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాముతో కలిసి జ్యోతి వెలిగించారు. అనంతరం మీడియాతో అప్పిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో డాక్టర్ అనూష బేగం ఎబిస్ డెంటల్ క్లినిక్‌ను ప్రారంబించడం శుభపరిణామమని అన్నారు. డాక్టర్ అనూష బేగం మాట్లాడుతూ ఇదొక సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ అని అన్నారు. స్కిన్ అండ్ కాస్మటాలజికి సంబందించి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, బత్తుల దేవానంద్, ఈచంపాటి వెంకటకృష్ణ, పానుగంటి చైతన్య, పారా కౌషిక్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు : హుస్సేన్ నగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఏ 1 పరీక్ష పేపర్లను తనిఖీ చేసి, పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులందరూ ప్రతిరోజు తప్పనిసరిగా యూనిఫామ్, షూ ధరించి పాఠశాలకు రావాలని, పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. సకాలంలో మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులు శిరీష కుమారి, ఫిర్దోస్‌లను అభినందించారు. మార్కులను సకాలంలో ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు.

వారం రోజులు కృష్ణ సప్తాహం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో ఫిబ్రవరి 5న కోదండ రామాలయ ప్రతిష్ట లో భాగంగా వారం రోజులపాటు ఆధ్యాత్మిక గురువులు కవిశ్వరానంద స్వామి ఆధ్వర్యంలో 24 గంటలు హరే రామ హరే కృష్ణ సప్తాహం నిర్వహిస్తున్నట్లు కవీశ్వరానంద స్వామి తెలిపారు. గుంటూరు జిల్లా ఇంటూరు, 75 తాళ్లూరు, బుచ్చయ్యపాలెం, లింగాపురం పరిసర ప్రాంతాల నుంచి భజన సమాజం సప్తాహంలో పాల్గొన్నట్లు తెలిపారు.

సంచార తెగలకు 'ట్రైబల్స్' సాయం

విశాలాంధ్ర, తెనాలి : నూతనంగా ఏర్పాటైన ట్రైబల్స్ ఛారిటబుల్ ఇండియా ట్రస్ట్ ప్రతివారం సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. సంచార తెగలను గుర్తించి గురువారం వారి కుటుంబాలకు నూతనవస్త్రాలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ట్రస్ట్ అధినేత అంజలి 42 మంది నిర్వాసిత మహిళలకు దుప్పట్లు అందజేశారు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీకార్డులు, ఆధార్‌కార్డులు మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శకపురుషుని శతజయంతి సత్కారం

విశాలాంధ్ర, తెనాలి : శకపురుషుని శతజయంతి సత్కారం సాంఘిక నాటక కళాకారుడు తుంగా బాలస్వామికి తెలుగు దేశం పార్టీ నాయకులు శుద్ధపల్లి శివసత్యనారాయణ, రామయ్య, కోటేశ్వర రావు, ముత్తే కృష్ణారావు, చెరుకుమల్లి సింగారావు, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, బాలసుందర్లు సత్కరించారు. కార్యక్రమంలో ఈదర శ్రీనివాసరావు, భవాని, జగన్, సుబ్బారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

షాపు యజమానులకు నియామక పత్రాల అందజేత

విశాలాంధ్ర, తెనాలి : బుర్రిపాలెం రోడ్డులోని గాంధీ ఇర్విన్ పార్కు రైతు బజారులో గురువారం తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ కొత్తగా షాపులు కేటాయించిన వారికి నియామక పత్రాలను అందజేశారు. డ్వాక్రా మహిళలతో పాటు మరో 9మందికి షాపులు కేటాయించారు. తదనంతరం కూరగాయలను, వాటి ధరల పట్టీలను పరిశీలించారు.రైతుబజారు ఎస్టేట్ ఆఫీసర్ రామకృష్ణ మాట్లాడుతూ అన్నాబత్తుని శివకుమార్ రైతుబజారుకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. దేసు శ్రీనివాసరావు, తాడిబోయిన రమేష్, కౌన్సిలర్లు తోట రఘురాం, పేరం సంజీవరెడ్డి, దుబాయ్ బాబు, పెచ్చింగ్ సుభానీ, అక్కిదాసు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాల ఆకస్మిక తనిఖి

విశాలాంధ్ర, తెనాలి : గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ తెనాలి మండలంలోని సంగంజాగర్లమూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖి చేశారు. మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల యూనిఫారమ్, పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యత ఎలాఉంటుందో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని యస్.ఎ.-1 మార్కులు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను అభినందించారు.

రహదారి భద్రత నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సురక్షిత ప్రయాణానికి ప్రభుత్వం నిర్దేశించిన రహదారి భద్రత నిబంధనలను వాహనదారులు ఖచ్చితంగా పాటించాలని నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు తెలిపారు. గురువారం కలెక్టరేట్ వద్ద జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కోసం వాక్ థాన్ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయం నుంచి ప్రారంభమైన వాక్ థాన్ నగరపాలెం సెంటరు నుంచి మూడు బొమ్మల సెంటరు వరకు కొనసాగింది. అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, భద్రత నిబంధనలు పాటించటం ద్వారానే రహదారి ప్రమాదాలు నివారించవచ్చన్నారు. జిల్లా ఉప రవాణా కమిషనర్ కరీం మాట్లాడుతూ వాహనదారులకు నిరంతరం అవగాహన కల్పించటానికి ప్రతి సంవత్సరం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ఎన్ ప్రభావతి మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలు వాహనదారుల ఖచ్చితంగా పాటించేలా రవాణా, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవటం వలన ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఎంవీఐలు, ఎఎంవీఐలు, పోలీసులు, విద్యార్థులు,డ్రైవర్లు పాల్గొన్నారు.

ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : లింగంగుంట్ల ఆర్‌బీకేలో ఈ క్రాప్ బుకింగ్, సూపర్ చెక్ వెరిఫికేషన్ల ప్రక్రియను గురువారం పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత సమయంలోపు పంట నమోదు, ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి కావాలని సూచించారు. నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మస్తానమ్మ, చిలకలూరిపేట మండల వ్యవసాయ అధికారి టి.శ్రీలత, జి.శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

తెలుగు భాషకు ఖండాంతర ఖ్యాతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు భాషకు ఖండాంతర ఖ్యాతిని ఆర్జించిపెట్టిన సుప్రసిద్ధ కవి యోగి వేమన అని సాహితీవేత్త ముప్పాళ్ళ వివిఎస్ ప్రసాదరావు అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రజాకవి వేమన జయంతి కార్యక్రమం గురువారం జరిగింది. వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాటక రచయిత కాపూరి సత్యన్నారాయణ మాట్లాడుతూ, స్వయం కృషితో సత్యాన్ని స్వాయతం చేసుకున్న వేమన ఆత్మ శోధన, సాధనతో తనకు తానే శిష్యుడయ్యాడని అన్నారు. రచయిత బండి జమదగ్ని మాట్లాడుతూ ఆత్మతత్వాన్ని అవగాహన చేసుకుని సత్యాన్ని సాధికారికంగా వెల్లడించిన కవిగా వేమన చరిత్రలో నిలిచిపోయారని ప్రశంసించారు.

ఇళ్ల నిర్మాణం ప్రభుత్వమే చేపట్టాలి:సీపీఐ

విశాలాంధ్ర-గురజాల : జగనన్న కాలనీల పేరిట ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ నేడు మాట తప్పారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ విమర్శించారు. సీపీఐ పోరుబాటలో భాగంగా పట్టణంలోని జగనన్న కాలనీల్లో గురువారం సీపీఐ నేతలు పర్యటించి లబ్ధిదారుల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ, నిర్మాణ వ్యయం భారీగా పెరిగినందున ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణం పూర్తి బాధ్యతలను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అన్నారు. పార్టీ నాయకుడు బాబురావు, మౌలాలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని స్పందన సమావేశ హాల్లో గురువారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర రహదారి జంపని వద్ద రూ.37 లక్షలతో బ్లాక్ స్పాట్ వద్ద అభివృద్ధి పనులకు అంచనాలు ఆమోదించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. తెనాలి -వెల్లటూరు వద్ద 2.5 లక్షలతో, చీరాల ఆర్.ఓ.బి వద్ద రూ.18 లక్షలతో, అద్దంకి వద్ద రూ.85 వేలతో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఆమోదం పొందాల్సి ఉందన్నారు. బాపట్ల ఏరియా ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కడవకుదురు ఆర్.బి.పై అత్యవసర పనులు చేపట్టాలని సూచించారు. బాపట్లలో సర్కిల్ సెంటర్లను వెడల్పు చేసి సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ, జిల్లాలో భద్రతా చర్యలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని ఆయన చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమించామన్నారు. జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం పల్లపట్ల గ్రామంలో సర్పంచ్ గంగుల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్‌నూరు శాతం నెరవేర్చరని చెప్పారు.ఎంపీపీ మోపిదేవి హరనాథ్ బాబు, జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, తహశీల్దార్ ఎం.శిరీష, నాయకులు వాసుదేవ, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ భాషాను విజయవాడలోని తన కార్యాలయంలో వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరూ మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఖాదర్ భాషా ఉమ్రా యాత్రను పూర్తి చేసుకొని వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్, సెక్రెటరీ సమీవుల్ల బేగ్, జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, కమిటీ మెంబర్స్ మున్నా, ఉమర్ అలీ, జానీ భాష, బాబు, మునీర్, సుభానిలు శాలువా కప్పి గజమాలతో ఖాదర్‌ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఖాదర్ బాషా మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు.

అంజుమన్ కమిటీ... వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా ఉమ్రా యాత్ర (మక్కా యాత్ర) విజయవంతంగా ముంగించుకుని వచ్చిన సందర్భంగా గురువారం విజయవాడలోని తన కార్యాలయంలో గుంటూరు అంజుమన్ కమిటీ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు అంజుమన్-ఇ-ఇస్లామియా సంస్థల కమిటీ చైర్మన్ అబ్దుల్ కర్నుమా, కార్యదర్శి అబ్దుల్ సలాం తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.గుంటూరు మిర్చియార్డ్ డైరెక్టర్ మున్వర్, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్, అబ్దుల్ వహబ్ తదితరులు ఉన్నారు.

చంద్రబాబుతో 'నవక్రాంతి' అధ్యక్షుడి భేటీ

విశాలాంధ్ర-గురజాల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని నేషనల్ నవక్రాంతి పార్టీ వ్యవస్థాపకుడు కనకం శ్రీనివాసరావు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో నేషనల్ నవక్రాంతి పార్టీ భాగస్వామ్యం అవుతుందని చంద్రబాబుకు వివరించడం జరిగిందని కనకం శ్రీనివాసరావు తెలిపారు. జీవో నెంబర్ 1పై ప్రతిపక్షాలతో పాటు కలిసి పోరాటం చేయడానికి నేషనల్ నవ క్రాంతి పార్టీ ముందుంటుందని తెలిపారు.

మీ పిల్లలకు ఈ భోజనం పెడతారా?

మిడ్ డే మీల్స్ నిర్వాహకులను ప్రశ్నించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ వెనుక భాగంలో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాలను బాపట్ల ఆర్డిఓ గంధం రవీంద్ర, తహసీల్దార్ కె.కవితలు పరిశీలించారు. వారం తర్వాత తనిఖీలలో భాగంగా మిడ్ డే మీల్స్‌ను పరిశీలించిన ఆర్డీవోకు నిర్వాహకులు విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే భోజనం మీ పిల్లలకైతే పెడతారా అని ఆర్డీఓ నిర్వాహకులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయులను ఆదేశిస్తూ ఉన్నత విద్యాహక్కు లేక రూపంగా నివేదికను అందించాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ తహశీల్దార్ కవితను ప్రతిరోజు ప్రాంతంలో మిడ్ డే మీల్స్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వీఆర్వో సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'వినరో భాగ్యము విష్ణుకథ'...

విశాలాంధ్ర-గుంటూరు : అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్ బ్యానర్‌పై కిరణ్ అబ్బవరం, కాశ్మీరా హీరో హీరోయిన్‌లుగా మురళీకిషోర్ అబ్బూరు దర్శకత్వంలో బన్నీ వాసు నిర్మిస్తున్న చిత్రం 'వినరో భాగ్యము విష్ణుకథ' చిత్రం ఫిబ్రవరి 17న విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం చిత్రప్రచారాన్ని వినూత్నంగా ప్రారంభించింది. వీవీఐటీ కళాశాలలో వీవీఐటీ క్రికెట్ టీమ్‌తో చిత్ర బృందం క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొని విద్యార్థులను అలరించారు. ఈ పోటీలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలచిన విద్యార్థి కె.సైదులు చేతుల మీదుగా చిత్రంలోని రెండవ పాట 'ఓ బంగారం' అనే పాటను విడుదల చేశారు. చిత్ర నిర్మాత బన్నీవాసు దర్శకుడు కిషోర్ అబ్బూరు, హీరో కిరణ్ అబ్బవరం, సంగీత దర్శకుడు ఛేతన్ భరద్వాజ్, వీవీఐటీ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ పాల్గొన్నారు. హీరో కిరణ్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రత్యేకమైందని అన్నారు. దర్శకుడు కిషోర్ మాట్లాడుతూ అన్నివర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు.

వ్యవసాయ రంగాలకు రుణాలు అందించండి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలకు రాబోయే సంవత్సరం లో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ఆదేశాల మేరకు బ్యాంక్ రుణాలను అందించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం హాల్లో గురువారం వ్యవసాయ, అనుబంధ రంగాలకు బ్యాంక్ రుణాలు అందించడానికి జిల్లా స్థాయి టెక్నీకల్ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023లో ఖరీఫ్ పంటలకు 2023-24 సంవత్సరం రబీ పంటలకు బ్యాంక్ రుణాలను అందించడానికి జిల్లా స్థాయి టెక్నీకల్ కమిటీ నివేదికను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి పంపడం జరుగుతుందన్నారు. టెక్నీకల్ కమిటీ పశువులు పెంపకం యూనిట్‌లకు రూ.30 వేల నుండి 35 వేల వరకు, ఆవుల కొనుగోలు యూనిట్ 30వేల నుండి 35 వేల వరకు, గొర్రెలు పెంపకం యూనిట్ 35వేల నుండి 40వేల వరకు, మేకల పెంపకం యూనిట్ 35వేల నుండి 40వేల వరకు , బ్రాయిలర్ కోళ్ల పెంపకం యూనిట్ ఒక్కోదానికి 90 -100 వరకు, కోడి పిల్లల పెంపకం యూనిట్ ఓకొక్కదానికి 200-225 వరకు బ్యాంకు రుణాలను ఇవ్వాలని ప్రభత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు. జిల్లాలో వ్యవసాయ రంగాని సంభందించి వరి పంటలకు 40వేల నుండి 45వేల వరకు, శ్రీవరి పంటలకు రూ.35 వేలు, సాగునీటితో సాగుచేసే పత్తి పంటలకు రూ.45 వేల నుండి 50 వేల వరకు, వర్షాధారముతో సాగు చేసే పత్తి పంటకు 35 వేల నుండిచ 40వేల వరకు, సాగునీటితో సాగుచేసే వేరుశెనగపంటలకు 35వేల నుండి 40వేల వరకు, వర్షాధారంతో పండించే వేరుశనగ పంటలకు 30 వేల నుండి 35 వేల వరకు బ్యాంక్ రుణాలను అందించాలన్నారు. మొక్కజొన్న పంటలకు రూ.35వేల నుండి 40వేల వరకు, జొన్న పంటలకు 20వేల నుండి22 వేల వరకు, రాగులు కొర్ర పంటకు 14వేల నుండి 16 వేల వరకు బ్యాంక్ రుణాలను ఇవ్వాడానికి ప్రతిపాదనలు కమిటీకి పంపుతున్నట్లు చెప్పారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26వ తేదీన పి.ఎం.ఇ.జి.పి పథకం క్రింద 161 యూనిట్లు, బడుగు వికాసం పథకం క్రింద 100 యూనిట్లకు లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, యూనియన్ బ్యాంక్ ఎల్.డి.ఎం కృష్ణనాయక్, కన్వీనర్ టి.కృష్ణవేణి, జి.డి.సి. సి.బ్యాంక్ చీఫ్ మేనేజర్ శివరావు, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్‌సత్తార్, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ రావు, పశు సంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్య శాఖ జె.డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే స్పెషల్

విశాలాంధ్ర/గుంటూరు: స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ దాని సభ్యుల కోసం రిపబ్లిక్ డే స్పెషల్‌ను ప్రారంభించింది. 'మునాఫ్ కీ పెరేడ్' అనే థీమ్‌తో, ఆఫర్ వ్యవధిలో విస్తృతమైన ఉత్పత్తుల ఎంపికపై మునుపెన్నడూ చూడని డీల్‌లతో సభ్యుల లాభాలు, పొదుపులను పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈవెంట్ జనవరి 19 - 26, 2023 నుండి ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఫిజికల్ స్టోర్‌లు, ఆన్‌లైన్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారమవుతుంది. అధిక లాభాలు, మరింత పొదుపులను అందించడంపై దృష్టి సారించి ఈ జాతీయ మెగా ఈవెంట్ వివిధ ఆకర్షణీయమైన ఆఫర్‌లు, డీల్‌లతో నిర్వహించబడిరది. ఇందులో '74 రిపబ్లిక్ డీల్స్', 'బ్రాండ్ బిల్ బస్టర్స్', మరిన్నింటిని వాక్-ఇన్, ఆన్‌లైన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ ఎస్ తెలిపారు.

కేసులకు భయపడేది లేదు: అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఈగ వాలినా మొట్టమొదటిగా వినిపించే గళం తనదేనిని, అందుకే నన్ను లక్ష్యంగా చేసుకొని కొంతమంది కావాలనే అభాసుపాలు చేయాలని చూస్తున్నారని, కేసులకు భయపడేది లేదని అనేక విషమ పరిస్థితులు ఎదుర్కొనే ఈ స్థాయికి వచ్చానని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన వడ్డెర సామాజిక వర్గ నేతల సమావేశంలో ఆయనప్రసంగించారు. గత నెలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధూళిపాళ్ల వచ్చినప్పుడు కాపుల గుండెల్లో కుంపటి అంబటి అని, ఇన్సూరెన్స్ చెక్కుల విషయంలో రూ.2 లక్షలు అడుగుతున్నానని ఆరోపించార న్నారు. ఇది పూర్తిగా అవాస్తవమన్నారు. పట్టణంలోని వినాయక రెస్టారెంట్లో ఆగస్టు 22వ తేదీన డ్రైనేజీ పూడిక తీసేందుకు ఇద్దరు యువకులు వెళ్లి ఊపిరాడని పరిస్థితుల్లో ఉండగా గమనించిన యజమాని కందికట్ల కొండలరావు కూడా డ్రైనేజీలో దిగి వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తూ.. చివరకు ముగ్గురు ప్రాణాలు విడిచారు. ఈ సంఘటనలో ఇద్దరు కూలీలు, యజమాని మృతి చెందగా కూలీలు తరఫున బంధువులు నష్టపరిహారం ఇప్పించాల్సిందని ఆందోళనకు దిగారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకొని యజమాని కూడా మృతి చెందాడు కదా ముగ్గురికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందిస్తానని హామీ ఇచ్చానన్నారు. మృతిని బంధువులు మరికొందరితో కలిసి మృతదేహాలను అంతిమ కార్యాలకు తరలించకుండా అడ్డుకొనగా.. బాధిత కుటుంబీకులతో మరోసారి చర్చించి హోటల్ యజమాని కుటుంబం నుంచి బాధితులకు ముందుగా రూ.5 లక్షలు దహన ఖర్చులకు ఇచ్చే విధంగా మాట్లాడించానన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారంలో ఇద్దరు మృతుల కుటుంబాల నుంచి చేరో సగం తిరిగి హోటల్ యజమాని కుటుంబానికి అందించే విధంగా, ముగ్గురికి న్యాయం జరిగేలా నాయకుల సమక్షంలో ఒప్పందం జరిగిందన్నారు. ఇది వాస్తవమని, ఈ సంఘటనలో నేను కక్కుర్తి పడింది ఏమీ లేదన్నారు. ముగ్గుల పోటీలను దోచుకున్నారని ఆరోపిస్తున్నారని, చాలా మంచి వాతావరణంలో పోటీలు విజయవంతంగా ముగిశాయని వివరించారు.

రూ.2.50 లక్షల చెక్కు పంపిణీ:ఆర్యవైశ్య నాయకుల సహకారంతో పల్లపు రోశయ్య కుటుంబానికి రూ.2.50 లక్షల చెక్కును అంబటి అందించారు. చల్లంచర్ల సాంబశివరావు, రాయపాటి పురుషోత్తమరావు, కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎంజీఆర్ లింగారెడ్డి, బాసులింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి,అచ్యుత శివప్రసాద్, వెలుకూరి శరత్, కొత్త రామకృష్ణ, శివపరపు రామారావు, బత్తుల శివరామకృష్ణ, వేముల వరప్రసాద్, తన్నీరు శ్రీనివాసరావు, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ భత్తుల రామస్వామి, శివరామకృష్ణ తదితరులున్నారు.

ఏపీలో బీజేపీ, బీఆర్ఎస్‌లకు డిపాజిట్లు దక్కవు: అప్పికట్ల

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీకి ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చుకుంటే ఏపీలో బీజేపీ, బీఆర్ఎస్‌లకు రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని నాన్ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ అప్పికట్ల శ్రీహరి నాయుడు అన్నారు. నగరంలోని ఐబీఎన్ ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన ప్రక్రియలో భాగంగా ఏపీకి ఇవ్వాల్సిన తొమ్మిది అంశాలపై నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలను చేపట్టామని గుర్తుచేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో పొందుపర్చిన అంశాలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. విభజన హామీలు ఆంధ్రుల హక్కు అని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏపీకి ప్రత్యేక హోదా అమలు పర్చాలన్నారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయడంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న లక్షల ఖాళీల్లో ఉద్యోగులను భర్తీ చేయాలన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు చేయాలన్నారు. ఏపీకి తెలంగాణా నుంచి రావాల్సిన వాటాలను, నిధులను కేంద్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని వెంటనే విడుదల చేయాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. స్వార్థపూరిత అధికార కాంక్షతో బీఆర్ఎస్ ఏపీ వ్యక్తులపై దాడులకు పాల్పడటంతో పాటు ఆస్తులు సైతం ధ్వంసం చేయడం చూస్తుంటే వారికి మానవత్వం లేదని అర్థమవుతుందన్నారు. తెలంగాణా పార్టీ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన కేసీఆర్ హామీ ఇచ్చి మాటతప్పారని గుర్తుచేశారు. రెండు పార్టీలకు ఏపీలో డిపాజిట్లు కూడా దక్కకుండా చేస్తామని హెచ్చరించారు.

పొదుపు మహిళలకు మెరుగైన సేవలు

విశాలాంధ్ర-శావల్యాపురం : పొదుపు మహిళలకు మెరుగైన సేవలందించేలా వీఓఏలు మరింత బాధ్యతగా పనిచేయాలని ఏపీఎం గుమ్మడిల్లి వాసుబాబు అన్నారు. మండలంలోని పొట్లూరు గ్రామంలో జగనన్న పాలవెల్లువ, జీవనోపాది యూనిట్లు, బ్యాంకు, స్త్రీనిధి రుణాలు, హౌసింగ్ లోన్స్‌పై పొదుపు సంఘాల ప్రతినిధులు, సీసీలతో ప్రత్యేక సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు, స్త్రీనిధి రుణాలు ప్రతి నెలా అయిదో తేదీలోగా చెల్లించేలా వీఓఏలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వీఓఏలు, పొదుపు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తాడికొండ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తాడికొండ నియోజకవర్గం లోని పేరేచర్ల మేజర్ కాల్వ కింద పంటకు కావలసినటువంటి నీటి సమస్యను వివరించి, వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్‌ని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రీ సర్వే సకాలంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలలో భూముల రీ సర్వే కార్యక్రమం సక్రమంగా నిర్దేశించిన సమయంలో పూర్తి అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి భూముల రీ సర్వే, వ్యవసాయ, ఉద్యాన శాఖలో పథకాలు, పేదలందరికీ ఇళ్ల పథకం ఇళ్ల నిర్మాణాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు కలక్టరేట్ వీసీ హాల్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డీఆర్వో చంద్ర శేఖర రావు, పీడీ డిఆర్డీఏ హరిహర నాథ్, పీడీ హౌసింగ్ సాయినాథ్ కుమార్, సిపిఓ శేషశ్రీ, సర్వే శాఖ ఏ.డి రూప్లా నాయక్, మెప్మా పీడీ వెంకటనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి మోహన్ రావు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి వితరణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు పసుమర్రు గ్రామానికి చెందిన రెండు కాళ్ళు పోలియోతో బాధపడుతున్న చెన్నా వీరంజనీయులు మూడు చక్రాల బండికి రూ.8 వేలు విలువ చేసే రెండు బ్యాటరీలను జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, జిలాని, కరీమ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల ప్రి॥ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.113/2021

బిట్వీన్
నంద్యాల నర్సిరెడ్డి - వాది
మరియు
1. అనుముల రామచంద్రారెడ్డి, తండ్రి నారాయణ, ఆర్/ఓ. నారాయణపురం, హెచ్/ఓ.. నదికూడి గ్రామం, దాచేపల్లి మండలం. - ప్రతివాది

పై నెంబరు దావాను వాది మీపై ప్రాంశరీనోటు తాలుకు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేసి సదరు దావా మీ తాలూకు స్థిరాస్తిని జప్తు చేయించమని పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషను ఐ.ఎ.252/2021న దావాయందు మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీకోర్టువారు ది. 25-01-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10.30గంటలకు మీరు స్వయంగాగాని, వకీలుద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావాను జప్తు పిటీషన్ మీ పరోక్షంనందు తీర్మానించబడును.
వాయిదా : 25-01-2023

కె.వి.నాగార్జున
వాది తరఫున న్యాయవాది

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.42/2022

బిట్వీన్
దేవరశెట్టి భగవత్ - పిటీషనరు
మరియు
1. పల్లెర్ల శ్రీనివాసరెడ్డి మరియు 5 వగైరాలు - రెస్పాండెంట్స్

టు
ఆర్ 1: పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, తండ్రి వెంకటరెడ్డి, ఆర్/ఓ. రెంటచింతల (పోస్టు)(మం).
ఆర్ 2: యెనిగండ్ల శ్రీనివాసరావు, తండ్రి నాగేశ్వరరావు, ఆర్/ఓ. రెంటచింతల, (పోస్టు)(మం).
ఆర్ 3: తాళ్లూరి సాంబశివరావు, తండ్రి రామారావు, ఆర్/ఓ. రెంటచింతల, (పోస్టు)(మం).
ఆర్ 4: పందిరి శ్రీనివాసరావు, తండ్రి సత్య ఆంజనేయులు, ఆర్/ఓ రెంటచింతల (పోస్టు)(మం).
ఆర్ 5: కేతావత, శ్రీనునాయక్, తండ్రి రామకోటి నాయక్, ఆర్/ఓ కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామం, వెల్దుర్తి మండలం.

పై నెంబరు ఐ.పి.నందు మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీకోర్టువారు ది. 30-01-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10.30గంటలకు మీరు స్వయంగాగాని, వకీలుద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు ఐ.పి.ను మీ పరోక్షంనందు తీర్మానించబడును.
వాయిదా : 30-01-2023

కె.వి.నాగార్జున
పిటీషనరు తరఫున న్యాయవాది

CHANGE OF NAME

I, **NAGESWARA RAO GOURI** (Old Name) S/o. **SAIDAIAH GOWRU**, R/o. Door No. 9-3, Rentachintala Village and Mandal, Guntur District - 522421, A.P., have changed my name to AMARA **NAGESWARA RAO GOWRU**. Hereafter my name is known as **AMARA NAGESWARA RAO GOWRU**.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, చైతన్యపురి 3వ లైను, డోరు నెం.4-21-64/3 కాపురస్తులు చుండూరి నరసింహారావు గారి కుమార్తె **చుండూరి నాగ రాధిక** (సెల్ : 8374310301) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **K0651422** ఒరిజినల్‌ను ది.04-12-2022న నా ఇంటి వద్ద నుండి లాడ్జిసెంటర్‌కు జిరాక్సు నిమిత్తం ఆటోలో వెళ్లుచుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఆధునిక భావ విప్లవకారుడు యోగి వేమన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : యోగి వేమన ఆధునిక భావ విప్లవకారుడని కేంద్ర, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ కొనియాడారు. నగరంలోని జనచైతన్య వేదిక కార్యాలయ ప్రాంగణంలో గురువారం ప్రజాకవి యోగి వేమన 371వ జయంతి సభ జరిగింది. వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హేతువును ఆయుధంగా చేసుకుని అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, కుల, మత మూఢత్వాలుపై ప్రజలను చైతన్యవంతులు చేసిన సంఘ సంస్కర్త వేమన అని వక్కాణించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ, వేమన పద్యాలు నేటికీ సజీవంగా ప్రజల హృదయాల్లో ఉన్నాయని చెప్పారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఎంపిక చేసిన 100వేమన పద్యాలను ముద్రించి ప్రతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే ప్రయత్నం చేస్తామన్నారు. అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, యోగి వేమన పద్యాలు ప్రజలలో ప్రశ్నించే లక్షణాన్ని పెంపొందించాయన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ మోదుగుల రవికృష్ణ మాట్లాడుతూ పద్య రచనల్లో కెల్లా మాధుర్యం ఆటవెలదిలో ఉందని, ఆయన ఆధునిక యుగ వైతాళికుడని కొనియాడారు. విద్యావేత్త కన్న మాష్టార్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి.సింగారావు, ప్రొఫెసర్ కొండవీటి చిన్నయసూరి, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, ప్రొఫెసర్ డీఏఆర్ సుబ్రహ్మణ్యం, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

తెలుగు వారి సజీవ ఆత్మ యోగి వేమన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు వారి సజీవ ఆత్మ యోగి వేమన అని వైసీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ వెల్లడించారు. స్థానిక బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో ప్రజాకవి వేమన 371వ జయంతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్-జాషువా-పూలే-పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. తొలుత సభా సదులు యోగి వేమన చిత్ర పటానికి పూలమాలలు వేశారు. మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ తొలి తెలుగు ప్రజాకవి కూడా యోగి వేమన అని అన్నారు. కవులు, రచయితలు పాపినేని శివశంకర్, వరయూరి మధుసూదనాచారి, పోతురాజు దుర్గా దేవి, రావెల సాంబశివరావు, సంజీవరెడ్డి మార్పుల, లక్ష్యం దినపత్రిక సంపాదకులు చల్లా మధుసూదన్‌రావు, కన్న మాస్టారు, కడియం జేమ్స్, మాదా రాధ, ప్రజా సంఘాల నాయకులు బి.విజయభాస్కరరావు, జాన్‌బాబు, వెంకటాచారి, గాయకులు చంద్రపాల్, రవికుమార్, డీఎస్పీ నాగరాజు పాల్గొన్నారు.

మునుగోడు పాఠశాలలో..

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని మునుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రజాకవి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. సమాజంలో మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న రోజుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే విధంగా పద్యాలు వ్రాసిన ప్రజాకవి వేమన అని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, పద్మజ మాట్లాడుతూ, విశ్వదాభిరామ వినురవేమ అనే మాట వినని తెలుగువారు ఉండరని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్కే సలావుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఎస్ఆర్ఎం రన్నర్స్

విశాలాంధ్ర-మంగళగిరి: తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18 వరకూ యూనివర్సిటీ విద్యార్థులకు జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం బాలురు జట్టు రన్నర్స్‌గా నిలిచింది. సెమీఫైనల్స్‌లో ఖమ్మం జట్టుపై 3-2 పాయింట్ల తేడాతో విజయం సాధించిన ఏపీ ఎస్ఆర్ఎం జట్టు ఫైనల్స్లో సర్వీసెస్ జట్టుతో తలపడి 5 పాయింట్ల తేడాతో ఓటమి పాలై ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ ట్రోఫీని దక్కించుకుంది. రెండు రాష్ట్రాలకు చెందిన 42 టీములు పోటీల్లో పాల్గొనగా ఎస్ఆర్ఎం జట్టు ఆడిన ప్రతి మ్యాచ్లోనూ ఆధిక్యతను కనబర్చింది. జట్టు కెప్టెన్ గణేష్ సారథ్యంలో క్రీడాకారులు జ్ఞానసాయి కిరణ్, వివేక్, భరద్వాజ్, యశ్వంత్, భువనేష్ చాకచక్యంగా ఆడి జట్టును విజయ పథాన నడిపించారు.

ఈ సందర్భంగా క్రీడాకారుల బృందానికి నేతృత్వం వహించిన యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ విజయకుమార్ ఉపాధ్యాయ, మేనేజర్ అబ్దుల్ మొమిన్లను, క్రీడాకారులను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనో జ్ కు మార్ ఆరోరా, రిజిస్ట్రార్ ప్రేమ కుమార్ లు అభినందించారు.

CHANGE OF NAME

I, **MADDIPATI SAILAJA** (Old Name), D/o. Rayapati Gopala Krishna, R/o. # 18-53, 3rd floor, Sansons Aura Apartments, 1st lane, Vidyanagar, Guntur-522007, Andhra Pradesh. I, changed my name to maiden surname **RAYAPATI SAILAJA** (New Name). Here after my name is known and called as **RAYAPATI SAILAJA.**

CHANGE OF NAME

I, **TALLURI SHIELA ELIZABETH** (Old Name) W/o. **TALLURI RAMESH BABU**, R/o. Door No:26-10-11, Near SBI ATM, Nagarampalem, Guntur - 522004, Guntur District, A.P., have changed my name to **TALLURI SHEELA ELIZABETH**. Hereafter my name is known as **TALLURI SHEELA ELIZABETH**.

దస్తావేజులు పోయినవి

చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో **2740/2021** నంబర్‌తో రిజిస్టర్ అయిన, నా ఆస్తి తాలుకు ఒరిజినల్ దాక్యుమెంట్లు పోయినవి. ఈ నెల 15వ తేదీన ఈ దాక్యుమెంట్లను కవరులో ఉంచి, జిరాక్స్ తీయించేందుకు నా స్వగ్రామమైన కమ్మవారి పాలెం నుంచి చిలకలూరిపేట పట్టణానికి వచ్చే క్రమంలో పడిపోయాయి. నా తాలుకు ఒరిజినల్ దాక్యుమెంట్లు **(రిజిస్టర్ నంబర్: 2740/ 2021)** దొరికిన వారు ఈ కింద తెలిపిన అడ్రస్‌లో అందజేయాలని, లేదా ఇందుకు సంబంధించిన. సమాచారాన్ని సెల్ ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరుతున్నాను.

చాపలమడుగు రామ లింగయ్య
తండ్రి : లక్ష్మయ్య
డోర్ నంబర్: 1-850, కొండ్రుపాడు
చిలకలూరిపేట, సెల్: 9848127338

టీడీపీ నాయకుడు అక్కయ్య చౌదరి మృతి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని చింతమోటు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేసంగి అక్కయ్య చౌదరి (72) గురువారం రాత్రి మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న చౌదరి తన నివాసంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అక్కయ్య చౌదరి మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని మాజీ ఎంఎల్ఏ ముమ్మనేని వెంకటసుబ్బయ్య అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టిడిపి నాయకులు గోగినేని శేఖరం, నాగయ్య చౌదరి తదితరలు సంతాపాన్ని తెలియజేశారు.

23న వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : స్థానిక వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు దేవస్థాన అభివృద్ధి కమిటి సభ్యులు గురువారం తెలిపారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయ దేవస్థానం నుంచి మహిళలు, కన్యలచే ఊరేగింపుతో బింది తీర్థం తీసుకువచ్చుల, వాసవి అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతములతో అభిషేకములు, పద్మవతి శ్రీనివాస భజన మండలి సభ్యులచే కన్యకాపరమేశ్వరి అమ్మవారి పారాయణం వాసవి పాటలు ఆలపించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 102 మంది మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేవస్థాన మహిళ కమిటినే సభ్యులచే 102 మంది మహిళల పేర్లు నమోదు చేసుకోబడతాయని సదరు విసయాన్ని మహిళలు గమనించి సహకరించాలని నిర్వాహకులు కోరారు.

వైసీపీ కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేట మండల పరిధిలోని కోనూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పశు పులేటి శ్రీనివాసరావు, అచ్చంపేటకు చెందిన ఏలూరు పుల్లయ్య, కొమిరాల శ్రీనివాసరావు, అమరావతి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నాగులుమీర, ధరణికోట గ్రామానికి చెందిన అంకార రాజు, అత్తలూరు గ్రామానికి చెందిన కె.రాజు అనారోగ్య కారణముతో మృతి చెందగా వారి భౌతికకాయాలను సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వీరంతా వైసీపీకి కృషి చేశారని, వారి సేవలు మరువలేమని వారు ఆశయాలకు వైసీపీ కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మృతి చెందిన వైసీపీ కుటుంబాలకు అండగా ఉంటారని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండలం వైసీపీ కన్వీనర్ చిలక చంద్రయ్య, జడ్పీటీసీ సభ్యులు విజయ ప్రతాప్ రెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు నెల్లూరు చంద్రబాబు, పెదకూరపాడు నాయకులు బొచ్చు హనుమంతరావు, ఎంపీటీసీ నాయక్, షేక్ అల్లాభక్షు, వలి, ఈదా సాంబిరెడ్డి, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి వేమన పద్యాలు

విశాలాంధ్ర-ఈపూరు : వేమన రాసిన పద్యాలు యువతకు ఎంతో స్ఫూర్తిని ఇస్తాయని ఈపూరు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. యోగివేమన 391వ జయంతి సందర్భంగా ఈపూరు శాఖా గ్రంథాలయంలో యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ వేమన రచించిన పద్యాలు గురించి విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయంలోని యోగివేమన జీవిత చరిత్ర, పద్యాల పుస్తకాలను పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వేమన పద్యాల పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను అందజేశారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-మాచర్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ బీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల సబ్ పోస్ట్ మాస్టర్ బి. వీరాంజనేయులు కోరారు. గురువారం వీరాంజనేయులు విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ యజమాని ప్రమాదానికి గురైతే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు కేవలం రు.399 ల ప్రీమియంతో గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ బీమా పథకాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది అన్నారు. పాలసీదారులకు ప్రమాద భీమ రూ.10 లక్షల వరకు ఉంటుందన్నారు. శాశ్విత, పాక్షిక, పెరాలసిస్ వంటి వాటికి భీమా 10 లక్షల వరకు ఉంటుందన్నారు. ప్రమాదంలో మందుల ఖర్చులకు రు.60 వేలు, పిల్లల చదువుకు 1 లక్ష రూపాయలు, రవాణా చార్జీలకు రు.25 వేలు, మట్టి ఖర్చులకు రు.5 వేల చొప్పున భీమా వర్తిస్తుందన్నారు. ఈ పథకానికి 18 సంవత్సరముల నుండి 65 సంవత్సరముల లోపు వయస్సు వారు అర్హులవుతారు అన్నారు. ఈ అవకాశాన్ని మాచర్ల పట్టణం, పరిధిలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అరణ్యభవన్ ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరిలో రాష్ట్ర అటవీశాఖ నూతన కార్యాలయం అరణ్య భవన్‌ను గురువారం రాష్ట్ర అటవీ, ఇంధన, పర్యావరణం, శాస్త్ర-సాంకేతిక, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అటవీశాఖ నూతన భవనాన్ని మంగళగిరిలో ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో అటవీశాఖ ప్రజలకు మరింత చేరువ కావాలని, తన పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (అటవీశాఖ) నీరబ్ కుమార్ ప్రసాద్, అటవీదళాల అధిపతి వై.మదుసూధన్ రెడ్డి, పలువురు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు: పురపాల సంఘం పరిధిలోగల 17 సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లు, నోడల్ అధికారులతో గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్.రాధా మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వార్డులలోని లబ్ధిదారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. 17 సచివాలయాల పరిధిలోని సెక్రటరీలందరూ, వాలంటీర్లు ప్రతిరోజు చేయవలసిన విధి విధానాలు తగు సూచనలు సలహాలు రోజువారి కార్యక్రమాలను సమావేశంలో వివరించారు . విధిగా ప్రతి ఒక్కరు పనిచేసి పొన్నూరు పురపాలక సంఘంలో సంక్షేమ పథకాలు నూరు శాతం ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని కోరారు. అలానే శాఖల సమన్వయంతో నిబద్ధతగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా యోగి వేమన ఉత్సవాలు

విశాలాంధ్ర-యడ్లపాడు : పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం, కొండవీడు కోట పర్యాటక కేంద్రంలో గురువారం యోగి వేమన జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యోగి వేమన జయంతి వేడుకలను నిర్వహిస్తోందన్నారు. తాను శాసనసభ్యురాలిగా ఉన్నప్పటి నుంచి నేటివరకు కొండవీటి కొండపై జరుగుతున్న యోగి వేమన జయంతి వేడుకలకు హాజరవుతూనే ఉన్నానని చెప్పారు. ఈసారి యోగి వేమన జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం సంతరించు కుందని అన్నారు. అలనాటి ప్రజా కవిగా, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, యోగి వేమన ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి తన పద్యాల ద్వారా ప్రచారం చేశారన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకొంటూ, వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు చేస్తున్న కృషిని మంత్రి కొనియాడారు. కొండవీడు ప్రాంత కేంద్రంగా వేమన అనేక సామజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారని, అందుకు అనుగుణంగా ఆనవాలు కొండవీడు కొండలో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ యోగి వేమన శతకాలు ఇప్పటికీ ప్రచారంలో ఉన్నాయని, వాటి ఆధారంగా ప్రజల జీవన విధానం పద్యాల రూపంలో వచ్చాయని తెలిపారు. సరళమైన తెలుగు పదాలతో వేమన పద్యాలు మౌఖికంగా విశ్వ వ్యాప్తి అయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ప్రజా కవి, యోగి వేమన పద్యాలను మరింత ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర పండుగగా వేమన జయంతి వేడుకలను నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రగతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి, జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ హెన్రీ క్రిస్టినా తదితరులు పాల్గొన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ వేమన జయంతికి నెల రోజుల ముందు కొండవీడు కోటకు వచ్చే పర్యాటకులు, విద్యార్థులకు వేమన పద్యాల పోటీలను నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి కార్యక్రమాలు మరింత అధికంగా చేపట్టాలని సూచించారు. అనంతరం వేమన పద్యాలతో ప్రజల్లో చైతన్యం తెస్తున్న కె.కొండా రెడ్డి, యర్రం సాంబిరెడ్డి, వేమన మహేష్‌లను అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేమన శతకాల 7వ ముద్రణ ప్రతులు, నూతన సంవత్సరం కాలెండర్‌లను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మార్కొండా రెడ్డి, పులిచింతల ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ వసంత బాబు, ఉద్యాన శాఖ అధికారి బీజే బెన్నీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగపాడులో జీఏపీ...

విశాలాంధ్ర - నకరికల్లు : మండలంలోని నర్సింగపాడు గ్రామంలో గురువారం జీఏపి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా డిఆర్‌సి డిడిఏ శివకుమారి మాట్లాడుతూ రబీలో వరి నాట్లు వేసేటప్పుడు ఒక చదరపు మీటరుకు 44 కుదుళ్ళు ఉండేట్లు చూసుకోవాలన్నారు. అలాగే వరి పంటలో కలుపు యాజమాన్యం గురించి రైతులకు తెలియజేశారు. నీటి యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. వరి నాటిన దగ్గర నుంచి పిలకలు వచ్చేవరకు 2 సెంటీమీటర్ల నీటిని మించకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ సిఫార్సు మేరకు ఎరువులు, పురుగు మందులు ఉపయోగించాలన్నారు. రబీలో పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు, ఈకెవైసి చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.దేవదాసు, మండలంలోని అన్ని గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మిరప తోటల పరిశీలన

విశాలాంధ్ర - నకరికల్లు : మండలంలోని కండ్లకుంట గ్రామంలో మిరప తోటలను గురువారం ఉద్యాన అధికారి నవీన్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల తామర పురుగు ఉధృతి తగ్గుముఖం పట్టిందన్నారు. ప్రస్తుతం తోటలో కాయ దశలో ఉన్నాయన్నారు. మొక్కలకు కావాల్సిన పోషకాలైన పొటాష్ సంబంధించిన ఎరువులు వేసుకోవడం వలన కాయ నాణ్యతగా ఉండటంతో పాటు రంగు బాగా వస్తుందని రైతులకు తెలియజేశారు. 19-19-19, 13-0-45 లీటరు నీటికి 5 గ్రాములు పిచికారీ చేయడం వలన మొక్కకు పోషకాలు అంది దిగుబడి పెరుగుతుందన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో నాట్కో క్యాన్సర్ సెంటర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలోని నాట్కో క్యాన్సర్ సెంటర్ అంతర్జాతీయ స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయని గుంటూరు వైద్య కళాశాల పూర్వ వైద్యులు ప్రశంసించారు. 1971 బ్యాచ్‌కు చెందిన పూర్వ వైద్యులు గురువారం డాక్టర్ త్రిపురనేని రవికుమార్, డాక్టర్ వెనిగండ్ల బాలభాస్కర్‌ల నేతృత్వంలో వారు సందర్శించారు. క్యాన్సర్ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలు, ట్రస్ట్ రోగులకు అందిస్తున్న సేవలు గురించి నాట్కో సమన్వయకర్త అశోక్ కుమార్ వారికీ వివరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా వారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని కలిశారు. పేద రోగులకు అందిస్తున్న నాట్కో ట్రస్ట్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ అభిషేక్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

23న తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలో సీపీఎం సర్వే సందర్భంగా వెలుగులోకి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 23వ తేదిన ఉదయం 10 గంటలకు తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం పట్టణ నాయకులు కొట్టే కరుణాకరరావు, దొంతిరెడ్డి విజయ భాస్కర రెడ్డి, సోలా ముత్యాలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

రేపు బాపట్ల వ్యవసాయ కళాశాల

75 వసంతాల వేడుకలు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : బాపట్ల వ్యవసాయ కళాశాల 75 వసంతాల వేడుకలను ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. 21వ తేదీ వేడుకలు సందర్భంగా కళాశాలలోని ప్రముఖ భవనాలకు విద్యుత్ కాంతులను ఏర్పాటు చేసి సుందరవదనంగా మార్చారు. అదేవిధంగా 21వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పరికరాల స్టాల్స్ ఏర్పాటు చేసి కార్యక్రమాలకు విచ్చేసిన వారిని ఆహ్లోదపరిచే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ దిన్ డాక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు.

భక్తి శ్రద్ధతో భావనారుషి సేవ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని కోనేటిపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భద్రావతి సమేత భావనాఋషి స్వామివార్ల సేవా కార్యక్రమాలను గురువారం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పద్మశాలీయ బహూత్తమ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివార్ల ఉత్సవాలను రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి సంఘ పెద్ద శ్రేష్ఠుల ఆధ్వర్యంలో యజ్ఞం ప్రభ ఉత్సవాలను వైభవోపేతంగా జరిపించారు. గురువారం ఉదయం దేవస్థానం ప్రాంగణంలో రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహించి అనంతరం అన్న సమారాదన చేశారు. కోనేటిపురం గ్రామంతో పాటు సమీప గ్రామాల్లోని పద్మశాలీయ సంఘీయులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. పెద్ద శ్రేష్ఠులు జొన్నాదుల వెంకట సుబ్బారావు, వీర అంక నాగమల్లేశ్వరరావు, దోకుపర్తి నాగేశ్వరరావు, పడవల పెరుమాళ్ళు, ఆకురాతి విశ్వేశ్వరరావు, సంఘీయులు ఉత్సవాలను పర్యవేక్షణ గావించారు.

నులకపేటలో భూముల రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణం నులకపేటలో నిలుపుదల చేసిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని సీపీఎం సర్వే బృందం డిమాండ్ చేశారు. గురువారం నులకపేట, ఎర్రగడ్డ ప్రాంతాల్లో సీపీఎం నాయకులు ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వారి సమస్యలను సీపీఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఇంటి పన్నుతో సంబంధం లేకుండా విద్యుత్ మీటర్లు ఇవ్వాలని పింఛన్ డబ్బుల్లో చెత్త పన్ను మినహాయించుకుని ఇస్తున్నారని, గ్యాస్ ధరలు, విద్యుత్ చార్జీలు భారంగా ఉన్నాయని తెలిపారు. ఈ సర్వేలో కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు వేముల దుర్గారావు, అడ్డగట్ల శౌరి బర్తులం తదితరులు పాల్గొన్నారు.

వేమన శతకాలతో సమాజం జాగృతం



విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : తేటతెలుగు పదాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో శతకాల ద్వారా సమాజాన్ని జాగ్రుతం చేశారని అధికార భాషా సంఘం అధ్యక్షులు పీ.విజయబాబు అన్నారు. రాష్ట్ర అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రజాకవి యోగి వేమన జయంతి సందర్భంగా స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి అధికార భాషా సం ఘం అధ్యక్షులు పీ.విజయబాబు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావుతో కలిసి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ వేమన పద్యాలు సామాజిక చైతన్యానికి నిదర్శనమన్నారు. ప్రముఖ పాత్రికేయుడు నార్ల వెంకటేశ్వ°రావు చేత యోగి వేమన జీవిత చరిత్రను రాయించి కేంద్ర సాహిత్య అకాడమి 14 భాషల్లో అనువదింపజేయడం జరిగిందని ఆంగ్ల ఐరోపా భాషలన్నిటిలోను ద్రావిడ భాషల్లోను వేమన పద్యాలు అనువదించడినట్లు తెలిపారు. తెలుగు భాషలోని ఏ కవికి ఇంతటి గౌరవం లభించలేద న్నారు. కలెక్టర్ మట్లాడుతూ 17వ శతాబ్ధం నాటి వేమన రచనలను, పద్యాలను 20వ శతాబ్ధంలో కూడా స్మరించుకుంటున్నామంటే వాటికి ఉన్న విలువలను నేటి తరం గుర్తుంచుకోవాలన్నారు. ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన రచించిన పద్యాలు సామాజిక చైతన్యానికి ఎంతో దోహదపడటంతో పాటు సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చాయన్నారు. వేమన రచించిన ఒక్కొక్క పద్యం ఒక్కొక్క గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. నాలుగు పంక్తుల్లో రచించిన పద్యంలో పూర్తి సారాంశాన్ని వివరణను నీతిని బోధిస్తాయని తెలిపారు. వేదాంత సారాన్ని చిన్న పద్యంలో పొందుపర్చిన వేమన పద్యాన్ని ప్రతి రోజు కనీసం ఒక పద్యాన్ని పఠనం చేయాలని సూచించారు. అనంతరం వేమన శతకంపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6 వేలు, తృతీయ బహు మతిగా రూ.4 వేలను కలెక్టర్ తన వ్యక్తిగతంగా అందించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు వేమన శతకం పుస్తకాలు, ప్రశంసా పత్రాలను భాషా సంఘం విజయబాబు అందజేశారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ కే.భాగ్యలక్ష్మి, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీవీ.కృష్ణంరాజు, అధికార భాషా సంఘం సభ్యులు జీ.రామచంద్రారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుడి కుటుంబానికి సాయం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఆపదలో ఉన్నవారిని మానవతా దృక్పథంతో ఆదుకొనే ఆపన్న హస్తం కొమ్మా వీరయ్య అని డొక్కా మాణిక్య వరప్రసాదరావు కొనియాడారు. అల్లంవారిపాలానికి చెందిన దివ్యాంగుడు మాదాసు రాజు ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబాన్ని ఆదుకొనేందకు రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని డొక్కా చేతులు మీదుగా రాజు తల్లి సుశీలకు అందజేశారు. రంజన్‌బాబు, ఇశ్రాయేలు, కాకి రామారావు, జి.మస్తాన్‌వలి, చిన్న సుభానీ, షేక్.షరీప్, వినుకొండ సుభానీ, అమ్మిరెడ్డి, తోక కృష్ణ, గోపి, ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

అంకరాజు మృతికి ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని ధరణికోట గ్రామానికి చెందిన రేషన్ డీలర్, అమరావతి మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నడకుదురు నాగరాజు తండ్రి అంకరాజు అనారోగ్యంతో మృతి చెందారు. వారి భౌతికకాయానికి శాసనసభ్యులు నంబూరు శంకరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

రాజు మృతికి...

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని అత్తులూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మేదర శేషయ్య కుమారుడు రాజు గురువారం మరణించారు. భౌతికకాయానికి పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

నాగుల్ మీరా మృతికి...

విశాలాంధ్ర-అమరావతి : ధరణికోట గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ సైదా మామ నాగుల్ మీరా అనారోగ్యంతో మృతి చెందారు. వారి భౌతికకాయానికి స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజాకవి యోగి వేమన

విశాలాంధ్ర-గుంటూరు : సమాజంలోని అపవాదములను మూఢనమ్మకాలను ఎత్తిచూపి నిజాన్ని మన ముందు ప్రతిబింబించిన హేతువాది, సామాజిక విప్లవకారుడు యోగివేమన అని జన విజ్ఞాన వేదిక, సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ప్రజాకవి యోగి వేమన జయంతి సందర్భంగా కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చర్చి కాంపౌండ్‌లో వేమన జయంతిని ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం గేరా మోహనరావు మాట్లాడుతూ పండిత లోకానికి పరిమితమైన వేదాంతాన్ని పామరులకు కూడా అర్థమయ్యే రీతిలో సరళమైన పదాలతో, స్వచ్ఛమైన, అచ్చమైన తేనె లాంటి తేట తెలుగు పద్యాలతో వివరించిన మహానుభావుడు వేమన అని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేమన జీవితంపై వక్తృత్వం పోటీలు, వేమన పద్యాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని మహమ్మద్ షహనాజ్ బేగం, సుభాని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పద్యాల ద్వారా జీవన సారం...

విశాలాంధ్ర - బాపట్ల : సమాజానికి సరళమైన రీతిలో పద్యాల ద్వారా జీవన సారాన్ని వివరిస్తూ మార్గ నిర్దేశికత్వాన్ని అందించిన యోగి వేమన సాహిత్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ధృతి అధ్యక్షులు కళ్ళం హరినాధరెడ్డి అన్నారు. ధృతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల వివేకానంద కాలనీలో యోగి వేమన జయంతి సభను ఘనంగా నిర్వహించారు. వివేకసారి సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్‌రెడ్డి ధృతి అధ్యక్ష కార్యదర్శులు కళ్ళం హరినాధ రెడ్డి , చాపల సుబ్రహ్మణ్యం, కన్వీనర్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణలతో కలిసి యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళ్ళం హరినాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహితీ లోకంలో వేమన శతకానికి ఉన్న ప్రాధాన్యత తర తరాలకు మార్గదర్శకంగా నిలిచి ఉంటుందన్నారు. వేమన సాహిత్యాన్ని భావితరాలకు అందించే కృత నిశ్చయంతో ధృతి సంస్థ ఎన్నో ఏళ్లుగా వేమన జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యోగివేమన జయంతిని జనవరి 19న ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమానికి సాహిత్య అభిమానులు, వేమన అభిమానులు హాజరైయారు.

మహనీయుడు...

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నిజ జీవిత సత్యాలను, మానవతా విలువలను పద్యాల రూపంలో ప్రజలు అందించిన మహనీయుడు, ప్రజా కవి యోగి వేమన అని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో యోగి వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజిలా, అదనపు కమిశనర్ పి.రోజ, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, మేనేజర్ శివన్నారాయణ, విభాగాధిపతులు, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.